మార్నింగ్ ఎడిషన్

# వాస్తవం

డెయిలీ.ఇన్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శనివారం
04.10.2025







# ధూంధాంగా దత్తన్న అలయ్ బలయ్

**భిన్నత్వంలో ఏకత్వమే భారత్ బలం: వెంకయ్య**

**హైదరాబాద్‌కు అలయ్ బలయ్ ప్రత్యేకం: కిషన్‌రెడ్డి**

**సామాజిక ఐక్యత మరింత బలోపేతం: గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ**

హరియాణ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం అలయ్ బలయ్ కార్యక్రమం ధూంధాంగా సాగింది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రులు పొన్నం, కోమటిరెడ్డి, శ్రీధర్ బాబుతో పాటు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ.. కులం, మతం, వర్గం, వర్ణం, జాతి పేరిట కొంత మంది దేశ ప్రజల్లో చీలిక తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. నేపాల్ వంటి దేశాల్లో ఏదో జరిగిందని, భారత్‌లో కూడా అలా జరగవచ్చునని కొంతమంది ఆశలు పెట్టుకున్నారని చెప్పారు అయితే అలాంటి వారు నిరాశ చెందక తప్పదని.. ఎందుకంటే.. వేషభాషలు వేరైనా భిన్నత్వంలో ఏకత్వం అనేది భారత్ విశిష్టత అని.. చిన్నచిన్న విభేదాలు ఏర్పడినా వాటిని పరిష్కరించుకొని అంతా భారతీయులం అనే భావన దేశప్రజల్లో ఉందని వివరించారు.



5

# రోల్‌మోడల్‌గా తెలంగాణ

- పారిశ్రామికాభివృద్ధికి అనుకూలం
- పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావాలి
- జీటో 2025 ప్రారంభోత్సవంలో మంత్రి దుద్దిళ్ల

**విలువలతో కూడిన వృద్ధికి కేరాఫ్‌గా తెలంగాణ**






**వాస్తవం:హైదరాబాద్:**

'విలువలతో కూడిన వృద్ధి'కి కేరాఫ్‌గా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్(జీటో) హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో హైటెక్స్, హెచ్ఐసీసీలలో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న 'జీటో కనెక్ట్ 2025'ను కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, కిషన్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా వృద్ధి నైతికమైనదా, సమ్మిళితమైనదా, సుస్థిరమైనదా..? అని అధ్యయనం చేసిన తర్వాతే అడుగు ముందుకేస్తున్నారన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, భవిష్యత్తునే తెలంగాణ నిర్మిస్తోందన్నారు. తెలంగాణ అవకాశాల ఖని అని, (మిగతా2లో..)

# పాక్.. ఉగ్రవాదాన్ని ఆపేయాల్సిందే

**లేదంటే ప్రపంచ పటంలో గల్లంతే**

**ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక**



**అనూప్‌గఢ్:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థాన్ కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారంనాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పానర్స్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్ లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారి చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మకమైన, అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు.'ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి' అని జనరల్ ద్వివేది అన్నాదు.బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాలాలో ఆయన శుక్రవారంనాడు పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీనియర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశమయ్యాయి. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్సలెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



# పట్టుబిగించిన భారత్

**శతకాలతో రెచ్చిపోయిన రాహుల్, జురెల్, జడ్డూ..**

**టీమిండియాకు భారీ ఆధిక్యం**

స్వదేశంలో వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత జట్టు పట్టు బిగించింది. ప్రత్యర్థిని ఆలౌట్ చేసిన టీమిండియా.. ముగ్గురు శతకాలతో రెచ్చిపోవడంతో తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ కేఎల్ రాహుల్ (100), వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్(125), రవీంద్ర జడేజా (104 నాటౌట్) విండీస్ బౌలర్లను ఊచకోతకోస్తూ సెంచరీలు బాదారు. అనుభవం లేని కరీబియన్ బౌలింగ్ దళానికి చుక్కలు చూపించిన జురెల్, జడ్డూ.. జట్టు స్కోర్ 400 దాటించారు. జురెల్ ఔటైనా వాషింగ్టన్ సుందర్(9 నాటౌట్) క్రీజులో కుదురుకోవడంతో రెండో రోజు ఆట ముగిసే సరికి భారత్ 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసింది. ప్రస్తుతానికి గిల్ సేన 286 పరుగుల ఆధిక్యంలో ఉంది.

# కరూర్ తొక్కిసలాట ఘటన..

**సిట్ విచారణకు ఆదేశించిన మద్రాసు హైకోర్టు**

కరూర్‌లో టీవీకే పార్టీ చీఫ్, ప్రముఖ నటుడు విజయ్ నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట ఘటన పెను విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటనపై మద్రాసు హైకోర్టు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. సిట్ విచారణకు ఆదేశించింది. ఐపీఎస్ అధికారి అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు ఆదేశాలు ఇచ్చింది.

# చిన్నారుల ప్రాణాలు తీస్తున్న దగ్గు మందు

**కిడ్నీ వైఫల్యంతో తొమ్మిది మంది మృతి**

మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో కలుషిత దగ్గు మందుల కారణంగా వరుసగా చిన్నారులు ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగిస్తోంది. కిడ్నీ వైఫల్యం కారణంగా కేవలం పక్షం రోజుల్లోనే తొమ్మిది మంది పిల్లలు మృతిచెందారు. ఈ మరణాలకు దగ్గుమందే కారణమని తేలింది. ఆ చిన్నారులు వినియోగించిన రెండు రకాల దగ్గు సిరప్‌లు విషపూరితమైనట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో అధికార యంత్రాంగం వాటిని నిషేధించింది. జిల్లాలోని పరాసియా, న్యూటన్ చిక్లి, సమీప గ్రామాలకు చెందిన ఐదేళ్ల లోపు పిల్లలు జ్వరం, జలుబు, దగ్గు బారిన పడ్డారు. స్థానిక డాక్టర్లు జ్వరం మందులతోపాటు దగ్గు సిరప్‌లు రాశారు. వాటిని వాడిన పిల్లలు కొద్దిగా కోలుకున్నారు. ఆ తర్వాత వారిలో కిడ్నీ సమస్యలు తలెత్తాయి. మెరుగైన చికిత్స కోసం కొందరు పిల్లలను మహారాష్ట్రలోని నాగ్‌పూర్ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ముగ్గురు చిన్నారులు మరణించారు. సెప్టెంబర్ 7 నుంచి 20 వరకు 15 రోజుల్లో మూత్రపిండాల ఇన్ఫెక్షన్ కారణంగా ఆరుగురు పిల్లలు చనిపోయారు. ఇప్పుడు ఆ సంఖ్య తొమ్మిదికి పెరిగింది.కిడ్నీ బయాప్సీలో షాకింగ్ విషయం బయటపడింది. ఔషధ విష ప్రయోగానికి సంబంధించిన విషపూరిత రసాయనం డైథిలిన్ గ్లైకాల్ కారణంగా చిన్నారుల కిడ్నీలు పాడైనట్లు నిర్ధారణ అయ్యింది.




# నా భర్తను విడిచిపెట్టండి


**సుప్రీంకోర్టుకు సోనం వాంగ్‌చుక్ భార్య**

**లెహ్:** లద్దాఖ్‌లోని లెహ్‌లో సెప్టెంబర్ 24న జరిగిన హింసాత్మక ఘటనల అనంతరం అరెస్టు చేసిన పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను విడిచిపెట్టాలని కోరుతూ ఆయన భార్య గీజాంజలి జె.అంగ్మో శుక్రవారంనాడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అక్రమంగా అరెస్టు చేసిన తన భర్తను వెంటనే విడుదల చేయాలని అత్యున్నత న్యాయస్థానాన్ని ఆమె కోరారు. వాంగ్‌చుక్ ప్రస్తుతం రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జైలులో ఉన్నారు.పాకిస్థాన్‌తో సంబంధాలున్నాయనే తప్పుడు ఆరోపణలతో తన భర్తను అరెస్టు చేసినట్టు గీతాంజలి ఆరోపించారు. జాతీయ భద్రతా చట్టం కింద తన భర్తను ఎందుకు అరెస్టు చేశారో చెప్పాలని ఆమె ప్రశ్నించారు. డిటెన్షన్ ఆర్డర్ తనకు ఇంతవరకూ అందలేదని, ఇది చట్ట ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. ఇంతవరకూ తన భర్తను తాను సంప్రదించలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.



# ముంచుకొస్తున్న 'శక్తి' సైక్లోన్

ఈ ఏడాది అరేబియా సముద్రంలో తొలి తుఫాను ఏర్ప డింది. భారత వాతావరణ విభాగం తాజాగా ఈ విష యాన్ని వెల్లడించింది. అరేబియా సముద్రంలో ఈశాన్యం వైపు ద్వారకకు 240 కిలోమీటర్ల దూరంలో, పోరుబం దర్‌కు 270 కిలోమీటర్ల దూరంలో అది వాయుగుండంగా బలపడి గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయ వ్య దిశగా కదులుతూ తుఫానుగా మారింది. రానున్న 24 గంటల్లో తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉందని ఐఎం డీ తెలిపింది. ఈ తుఫానుకు 'సైక్లోన్ శక్తి'గా నామకరణం చేశారు.



# జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

**వాస్తవం : కాటారం**




జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ మారుతి తెలిపారు. పేద, వెనుకబడిన వర్గాలకు వైద్య సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక బస్సు ఉదయం 9 గంటలకు భూపాలపల్లి కిరణ్ ఆస్పత్రి ముందు నుండి బయలుదేరనుంది. అనంతరం కాటారం, మంథని, పెద్దపల్లి మీదుగా ప్రయాణించి కరీంనగర్‌లోని చల్మెడ ఆనందరావు ఆస్పత్రికి చేరుకోనుంది. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఇప్పటికే అనేక మంది రోగులు నమోదు చేసుకున్నారని, ఆసక్తి గలవారు బస్సు ఎక్కే చోట హాజరై నమోదు చేసుకోవచ్చని వివరించారు. కంటి వెలుగు కోల్పోతే జీవితం చీకటిలో మునిగిపోతుంది. అలాంటి వారు తిరిగి వెలుగు చూడడానికి, కొత్త ఆశతో జీవించడానికి ఈ శిబిరం తోడ్పడాలి అన్నదే మా లక్ష్యం అని అన్నారు. ఈ ఉచిత శిబిరం ద్వారా భూపాలపల్లి, కాటారం, మంథని, పెద్దపల్లి పరిసర ప్రాంతాల ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరనుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



## చింతకాని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య

**ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన మహిళలు**

**వాస్తవం:కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని చింతకాని గ్రామ ఎస్సీ కాలనీలో గత మూడు నెలలుగా రెండు బోర్లు పనిచేయకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామ పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు తెలియజేసినా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను గ్రామస్థులు కోరుతున్నారు.

## రోల్‌మోడల్‌గా తెలంగాణ

**(మొదటి పేజీ తరువాయి)**

పరిశ్రమల ఏర్పాటుకు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అత్యంత అనుకూల పరిస్థితులున్నాయని వివరించారు. ఇతర ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టే ముందు ఒక్కసారి తెలంగాణలో పర్యటించిన తర్వాత నిర్ణయం తీసు కోవాలని కోరారు. జైన సమాజం 'సేవా' స్ఫూర్తిని, తెలంగాణ ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్‌తో అనుసంధానిస్తే ప్రపంచం కోరుకుంటున్న నైతిక వృద్ధి నమూనా ఆవిష్కృతమవుతుందన్నారు. నిజమైన యూనికార్న్ అంటే బిలియన్ డాలర్ల విలువ కాదని, లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేయడమని యువ పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, జీటో హైదరాబాద్ ఛాప్టర్ ప్రతినిధులు రోహిత్ కొఠారి, లలిత్ చోప్రా, విశాల్ అంచాలియా, బీఎల్ భండారీ, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేటలో సినిమా టాకీస్ నిర్మాణానికి భూమి పూజ

**వాస్తవం : ఆందోల్**



అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని అందోల్ చెరువు కట్ట కింద గల భూమిలో సినిమా టాకీస్ కు సంబంధించి భూమి పూజ చేశారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి సురోతం రెడ్డి తన సొంత భూమిలో సినిమా హాల్ నిర్మించడానికి భూమి పూజను వారి దంపతులు చేశారు. అందోల్ నియోజకవర్గం కేంద్రమైన జోగిపేటలో సినిమా హాలు లేకపోవడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు. వినోదం కోసం వేలాదిమంది ప్రజలు యువకులు సంగారెడ్డి హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లి సినిమాలు చూసి వస్తున్నారు. నిజానికి పట్టణంలో రెండు సినిమా హాలు ఉన్నప్పటికీ అవి కరోనా టైంలో మూతపడ్డాయి. ఐదు సంవత్సరాలు అవుతున్న అప్పటినుంచి సినిమా ప్రియులు చేసేది లేక ఉసురు మంటూ ఊరుకుంటున్నారు. తీరా సునోత్తం రెడ్డి సినిమాక్స్ థియేటర్ నిర్మాణానికి పోనుకోవడంతో ప్రజలు హర్షిస్తున్నారు.

## గౌతమినగర్‌లో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు

**వాస్తవం ఫెర్టిలైజర్ సిటీ**



గౌతమినగర్ శాంతినగర్ కూడలి శ్రీశ్రీశ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం చివరి రోజున అమ్మవారి దగ్గర నిత్యం పూజలు చేసిన కలశం మరియు అమ్మవారు ధరించిన 2 వస్త్రాలను వేలం పాటలో చిలుముల జ్యోతి నాగరాజు దంపతులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్ అయ్యగారు కమిటీ సభ్యులు కోట రజిత రాజిరెడ్డి, నల్లాల ప్రణీత్, గోపగోనీ చంద్రమోహన్ గౌడ్, నీలి రాజ్ కుమార్, ప్రశాంత్, సూర్య తేజ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన అందోల్ కాంగ్రెస్ నాయకులు



**వాస్తవం :ఆందోల్**

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని అందోల్ నియోజకవర్గంలోని గ్రామ గ్రామాల ప్రజలు మంత్రిని కలిశారు. అందోల్ శాసనసభ్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ను సంగారెడ్డిలోని తన నివాసంలో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్ నాయకులు దాకూరి శ్రీనివాస్ ఉలువల రాజు, కోసికే రాజశేఖర్, మధు, నందు, గుర్రపు కృష్ణ, శరత్ బాబు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళతో సహా కూతురు అదృశం కేసు

**వాస్తవం:ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన మహిళ తన కూతురుతో తల్లిదండ్రులకు చెప్పకుండా పోయిందని ఆమె తండ్రి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాహుల్ రెడ్డి కేసు నమోదు చేశారు. 2020లో తన కూతురు సుమలత(23) ను కథలాపూర్ మండలం చింతకుంటకు చెందిన ఆలకుంట లక్ష్మణ్ కు ఇచ్చి వివాహం జరిపించారు. ఫిర్యాదుదారుడి భార్య లక్ష్మి ఈ నెల 27న కూతురు వద్దకు వెళ్లి స్వగ్రామం అయినటువంటి గొల్లపెల్లికి తీసుకొచ్చింది. మరుసటి రోజు అనగా 28 వారికి నాడు ఉదయం 6 గంటలకు తన కూతురు సుమలత, మనమరాలు నిషితను తీసుకొని చెప్పకుండా వెళ్ళిపోయింది. ఆమె ఆచూకీ లభించకపోవడంతో రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



**వాస్తవం : రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మాజీ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్కపు రాజిరెడ్డి తల్లి పుట్కపు గంగవ్వ శుక్రవారం మృతి చెందగా రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అక్కడికి చేరుకుని గంగవ్వ భౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు అలాగే ఇటీవల మృతి చెందిన ఎర్రం ఆశాలు కుటుంబాన్నీ కలిసి ఇరు కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఆలయ చైర్మన్ కొమిరె శంకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బంధువులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందంకు సన్మానం



**వాస్తవం: వేములవాడ**

వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ న్యాయవాది గుడిసె సదానందంను శుక్రవారం న్యాయవాదులు శాలువాలతో ఘనంగా బార్ అసోసియేషన్ హాల్‌లో సన్మానించారు. అనంతరం వేములవాడ ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి నూతన బార్ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సత్యనారాయణ, రేగుల దేవేందర్, పొత్తూరు అనిల్ కుమార్, వేముల సుధాకర్ రెడ్డి, పర్లపెల్లి అంజయ్య, తదితరులున్నారు.

## ఐకేపీ సెంటర్‌ని ఏర్పాటు చేయండి



**వాస్తవం : రామగుండం**

పాత రామగుండంలో ఐకెపి సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సింగరేణి ఆధీనంలోనే ఉన్న భూమిని కేటాయించాలని గ్రామస్తులు రైతులు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌ని కోరారు. వెంటనే స్పందించి సింగరేణి జిఎంతో మాట్లాడుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి ఉప్పలట్రస్ట్ ఆర్థిక సహాయం

**వాస్తవం:మాడ్గుల**

కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండలం ఫిరోజ్ నగర్ గ్రామానికి చెందిన సత్తూరి అంతమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొజ్జ రమేష్ రెడ్డి, వడ్డమోని శేఖర్, సాటు మహేశ్, పాలకూర రాజు గౌడ్, ఉడుతల చలమంద గౌడ్, పాలకూర్ల వెంకటయ్య, కాంచనపల్లి సత్తయ్య, సురమల సుభాష్, సురమల చెన్నయ్య, కలకొండ మల్లేష్, నాగిళ్ల మహేష్, చాట్ల యాదయ్య, పల్లేటి చంద్రయ్య, వడ్డమోని శ్రీను, కలకొండ శీను గోసుల్ల శంకర్ పెరుమాళ్ళ లింగం, శ్రీకాంత్, చింటు పాల్గొన్నారు.



# గంజాయి ముఠా పట్టివేత

**వాస్తవం:ఎన్ టీ పీ సీ మేడిపల్లి**

ఒడిశా నుండి తీసుకువచ్చి ఎన్ టీ పీ సీ, గోదావరి ఖని,రామగుండం ఏరియాలో దసరా దీపావళి సమయాల్లో గంజాయి అమ్మడానికి ప్రయత్నం చేసిన ముగ్గురు వ్యక్తుల కుట్రను బగ్నం చేసిన ఎన్ టీ పీ సీ పోలీసులు, నమ్మదగిన సమాచారం మేరకు బి పవర్ హౌస్ దగ్గర వెహికల్ చెకింగ్ నిర్వహించగా ఎన్ టీ పీ సీ అన్నపూర్ణ కాలనీకి చెందిన సాయి, బేద శ్రీనివాస్, వంక సాయి అనే ముగ్గురు ఒక బ్యాగ్‌లో 5 కిలోల గంజాయి తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. దీని విలువ సుమారు 1,25,000 రూపాయలు ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. గంజాయి అమ్మిన తాగినా, ర్యాష్ డ్రైవింగ్ చేసిన అలాంటి వారిపై కఠి



నమైన చర్యలు ఉక్కు పాదం మోపుతామని ఎక్కడైనా గంజాయి తాగుతున్న అమ్మిన పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని ఎన్ టీ పీ సీ ఎస్ ఐ ఉదేయ్ కిరణ్ కోరారు.

## సెంటినరీ కాలనీలో దుర్గాదేవి నిమజ్జన వేడుకలు

**వాస్తవం:రామగిరి**

సెంటినరీ కాలనీ సీ-2 క్వార్టర్‌లలో శుక్రవారం దుర్గాదేవి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు గత తొమ్మిది రోజులుగా ఇక్కడ నిర్వహించారు.దసరా పండుగ తెల్లవారు రోజున దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనం చేయాలని నిర్ణయించారు.ఈ మేరకు ట్రాక్టర్ పై దుర్గాదేవి విగ్రహాన్ని ఉంచి క్వార్టర్‌లలో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు కోలాట నృత్యాలు చేశారు.గోదావరి నదిలో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,మాజీ ఉప సర్పంచ్



దుబ్బాక సత్య రెడ్డి-జ్యోతి రెడ్డి,సంతోష్ యాదవ్, వీరన్న,కొప్పుల రవీందర్ రావు,జక్కుల మనోహర్ రావు, బీమని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కోడ్ కూసింది...

### విగ్రహాలకు పడిన ముసుగులు

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ ఖరారు చేసింది. ఎన్నికల గెజిట్ విడుదల గత శనివారం చేయడంతో ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చింది. జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు విడుదల వారిగా నిర్వహించేందుకు జారీ చేశారు. జిల్లా ఎలక్షన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎన్నికల మార్గదర్శకాలు అమలు చేశారు. అన్ని రాజకీయ పక్షాలతో సమావేశాన్ని నిర్వహించారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి రాగా ఆంక్షలు విధించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో 12 జెడ్పిటిసి, 12 ఎంపీపీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 9న రానున్నట్లు తెలిసింది. ఎలక్షన్ కోడ్ అమలులోకి రాగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతో పాటు వేములవాడ పట్టణం, మండల కేంద్రంతో పాటు గ్రామ గ్రామానా దేశ స్వాతంత్ర సమరయోధులు, భారత రాజ్యాంగ





నిర్మాణ దాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సామాజిక సంస్కర్తలు, స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రులు, మంత్రులు, ప్రభుత్వ కార్యాలయంలో దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్య మంత్రి,రాష్ట్ర రాజకీయ పక్ష నాయ కుల ఫోటో లపై ముసుగులు వేయించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి, రాజకీయపక్ష పార్టీల గద్దెలకు ముసుగులు వేశారు. ఇదిలా ఉం డగా జిల్లాలో సిరిసిల్ల తో పాటు వేములవాడ, మం డలాల్లోని మహనీయులు, సామాజిక సంఘసంస్కర్తల విగ్రహా లకు ముసుగులు వేయలేకపోయారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక దృష్టితో ఎలక్షన్ కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది.



## దుర్గామాతను దర్శించుకున్న ఎంపీ రఘునందన్ రావు

వాస్తవం:మనోహరాబాద్: మండల కేంద్రమైన మనోహరాబాద్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాతను శుక్రవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు స్థానిక బిజెపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు,కళ్ళకల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్,బిజెపి సీనియర్ నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పండితులు రాము శర్మచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వెల్దాస్ రాధా మల్లేష్,మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,నాయకులు అజయ్,కుమ్మరి నాగరాజు,శ్రీకాంత్,బాలకృష్ణ,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులకు సన్మానం



వాస్తవం:ఎల్లారెడ్డిపేట

శుక్రవారం రోజున ఎల్లారెడ్డిపేట మండల గూడ్స్ వ్యాన్ యూనియన్ ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్ ఎస్సై నూతన ఎన్నుకున్న గూడ్స్ యూనియన్ అధ్యక్షులు మేగిదేవయ్య. ప్రధాన కార్యదర్శి.మిరియాల కార్ కిషన్ . కార్యదర్శి శ్రీశైలం,యూనియన్ సభ్యులు ఘనంగా నూతన కార్యవర్గ సభ్యులు శాలువాలతో సన్మానించారు.

# జంతుబలి లేకుండా దసరా ఉత్సవాలు

ఒకే రోజు దసరా, గాంధీ జయంతి సందర్భంగా వచ్చిన మార్పు

వాస్తవం: చందుర్తి

దసరా పండుగ తో పాటు గాంధీ జయంతి ఒకేరోజు రావడంతో మండలంలోని లింగంపేట, మల్యాల, సనుగుల, కట్టలింగంపేట, రాంరావుపల్లితో పాటు పలు గ్రామాలలో అనాదిగా వస్తున్న జంతుబలి ఆచారం వదిలేసి గుమ్మడికాయ కొట్టి దసరా ఉత్సవాలు చేసుకోవడం గాంధీజీ బోధించిన అహింసా మార్గమేనని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.చందుర్తి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో దసరా ఉత్సవాలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి. జమ్మి చెట్టుకు పూజ చేసిన జమ్మి ఆకును బంగారంతో సమానంగా భావిస్తూ ఒకరితో



మరొకరు పంచుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకుంటూ ప్రజలు సంతోషంగా జరుపుకున్నారు. అనంతరం లింగంపేట గ్రామంలో శ్రీ రాములవారి రథోత్సవం, సనుగుల గ్రామంలో శ్రీ గోవిందరాజ స్వాముల వారి రథోత్సవం గ్రామంలోని వీధుల్లో వైభవంగా నిర్వహించారు.

# ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

విచారణ చేపట్టిన ఏసిపి నర్సిములు

వాస్తవం : జగదేవపూర్

పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని ముగ్గురు వ్యక్తులు ఓ వ్యక్తిపై దాడి చేయడంతో పాటు కులం పేరుతో దూషించడంతో వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసు నమోదు పై ఏసీపీ నర్సింలు శుక్రవారం గ్రామానికి చేరుకొని విచారణ చేపట్టారు. అలాగే దాడి జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జగదేవపూర్ మండలం పీర్లపల్లి గ్రామానికి చెందిన దేవి మహిపాల్ జగదేపూర్ కు చెందిన బచ్చలి ఎల్లయ్య, మహేష్, మల్లయ్యల మధ్య కొంతకాలంగా భూ భూవి వాదం కొనసాగుతుంది. గురువారం ఉదయం దేవి మహిపాల్ గొర్రెలు మేపుతుండగా పాతకక్షలు మనసులో పెట్టుకున్న బచ్చలి ఎల్లయ్య, మల్లయ్య, మహేష్ లు కర్రతో దేవి మహిపాల్ పై దాడి చేశారు. దాడి చేయడంతో పాటు కులం పేరుతో దూషించారు. అలాగే ఓ గొర్రెను చంపి వేశారు. బాధితుడు వెంటనే జగదేవపూర్ పోలీస్ స్టేషన్ లో దాడి చేశారన, కులం పే



రుతో దూషించినట్లు ఫిర్యాదు చేయగా ఎస్సై ఎస్సీ ఎస్టీ నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసుకున్నారు. శుక్రవారం ఏసీబీ నర్సింలు పీర్లపల్లి గ్రామంలో దాడి జరిగిన స్థలాన్ని పరిశీలించారు.



కేసు కు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకొని విచారణ చేపట్టారు. ఈ సం దర్భంగా ఏసిపి నర్సిములు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## కల్వచర్లలో బతుకమ్మ మెగా లక్కీడ్రా విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం

వాస్తవం:రామగిరి : దసరా పర్వదినం సందర్భంగా కల్వచర్ల గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో,శ్రీ సాయి జ్యువెలర్స్ గోదావరిఖని వారి సహకారంతో బతుకమ్మ మెగా లక్కీ డ్రా ఘనంగా నిర్వహించారు.శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ లక్కీ డ్రాలో 1000 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.లక్కీ డ్రా లో బూరుగు సుమలత,చెలుపూరి సరోజన,గుండా లవణ్య,రాపెల్లి రాధ, కేశెట్టి ఇందిరా,వుయ్యాల కనకమ్మ లు విజేతలుగా నిలిచారు. అనంతరం క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక.గ్రామ మహిళలందరిని ఒకచోట చేర్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం క్లబ్ గర్వకారణం.సమాజంలో మహిళలకు ఉత్సాహం కలిగించే కార్యక్రమాలను లయన్స్ క్లబ్ తరచుగా కొనసాగిస్తూనే ఉంటుందని అన్నారు.మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ



రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ గ్రామీణ సాంస్కృతిక వైభవానికి నిలువెత్తు నిదర్శనం.ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆడపడుచులకు గౌరవం,ఆనందం కలిగించడం ప్రశంసనీయమని అన్నారు.క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో ముందుంటుంది.మహిళల ఐక్యత,ఆత్మవిశ్వాసం పెంచే విధంగా ఈ బతుకమ్మ ఉత్సవం నిలిచిపోతుందని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ సాయి జ్యువెలర్స్ సహకారం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## విజయవాడకు తరలిన దుర్గామాత

వాస్తవం :ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో దుర్గామాత ఘనంగా నవరాత్రులు జరిపి నిమజ్జనానికి విజయవాడకు తరలి వెళుతున్న దుర్గామాత భక్తులు. కోలాటాలతో భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా బయలుదేరిరాత్రి ఒంటిగంటకు ఎల్లారెడ్డిపేట నుండి విజయవాడ కృష్ణానదిలో నిమజ్జనం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# మహిపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మైనంపల్లి

వాస్తవం:మనోహరాబాద్:

తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి కుటుంబాన్ని శుక్రవారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు.చిట్కుల లక్ష్మీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావేరి



వెంకట్ రెడ్డి,మండల మైనారిటీ అధ్యక్షులు సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా,చిట్కుల వెంకట్ రెడ్డి,స్థానిక నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర

వాస్తవం : చందుర్తి

శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న దుర్గాదేవి శోభాయాత్ర శుక్రవారం ఆయా గ్రామాలలో భక్తులు వైభవంగా నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంతోపాటు మల్యాల, లింగంపేట, సనుగుల గ్రామాలలో వేరు వేరు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు ఒక ప్రత్యేకమైనటువంటి అలంకరణలో పూజలు అందుకున్న దుర్గాదేవికి మహిళలు, పిల్లలు ఆట పాటలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా వరిగడ్డి తో తయారుచేసిన రావణ ప్రతిమ దహనం నిర్వహించిన అనంతరం అమ్మవారి విగ్రహాన్ని స్థానిక చెరువులలో నిమజ్జనం చేశారు.



# షేక్ పేట్‌లో ఉచిత కంటి పరీక్షలు



## పాల్గొన్న మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్

వాస్తవం : జూబ్లీహిల్స్

ఉచితం అంటే కళ్ళను చూసి కంటిలోకి వేసే డ్రాప్స్ ఉచితంగా వేస్తారని భ్రమలో ఉన్న వారికి మాజీ ఎంపీ టీపీసీసీ అధ్యక్షుడు అంజన్ కుమార్ యాదవ్ వారి కుమారుడు అరవింద్ యాదవ్ చే ఎ కే వై ఫౌండేషన్ తొ పేరుపొందిన హాస్పిటల్ నిష్ణాతులైన డాక్టర్లచే విజయవంతంగా ఉచిత కంటి పరీక్షలు చేపిస్తూ అర్హులైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ఏకేవై ఫౌండేషన్ ఒక ఉదాహరణ అని చెప్పవచ్చు విషయానికొస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో డివిజన్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా షైక్ పేట డివిజన్లో లోని ప్రాంతాలైన గుల్షన్ కాలనీ మజీద్ వద్ద, అబూబకర్ ప్రాంతంలో అదే విధంగా హకీమ్ షా విరాట్ నగర్ మజీద్, ఫయాజ్ హిమం మూడో ప్రాంతమైన ఐఏఎస్ కాలనీ ప్రామిసింగ్ హై స్కూల్, నాలుగో ప్రాంతమైన గవర్నమెంట్ హై స్కూల్ టోలిచౌకి కమాన్ లలో ఉచిత కంటి పరీక్షలు కాలనీల లోని ప్రజల కొరకు నిర్వహించారు 772 స్క్రీనింగ్లు 484 గ్లాసెస్ క్యాట్రాక్ట్ కి సంబంధించిన 47 వివిధ రకాల సేవలను ప్రజల కోసం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ పాల్గొని పరీక్షలు జరుగుతున్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు ఈ ఈ కార్య క్రమాన్ని సోషల్ వర్కర్ డాక్టర్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి తన భుజాన వేసుకొని పకడ్బందీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీడర్ సయ్యద్ అప్రోచ్ మొహమ్మద్ ఉమెత్, మహమ్మద్ మక్బూల్, అసిఫ్, ముక్తార్ అహ్మద్ సాయి కిరణ్‌లు పాల్గొన్నారు.

# ధూంధాంగా దత్తన్న అలయ్ బలయ్

హైదరాబాద్ : హరియాణ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం అలయ్ బలయ్ కార్యక్రమం ధూంధాంగా సాగింది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రులు పొన్నం, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబుతో పాటు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ.. కులం, మతం, వర్గం, వర్ణం, జాతి పేరిట కొంతమంది దేశ ప్రజల్లో చీలిక తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. నేపాల్ వంటి దేశాల్లో ఏదో జరిగిందని, భారత్‌లో కూడా అలా జరగవచ్చునని కొంతమంది ఆశలు పెట్టుకున్నారని చెప్పారు అయితే అలాంటి వారు నిరాశ చెందక తప్పదని.. ఎందుకంటే.. వేషభాషలు వేరైనా భిన్నత్వంలో ఏకత్వం అనేది భారత్ విశిష్టత అని.. చిన్నచిన్న విభేదాలు ఏర్పడినా వాటిని పరిష్కరించుకొని అంతా భారతీయులం అనే భావన దేశప్రజల్లో ఉందని వివరించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. అలయ్ బలయ్ కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదని.. హైదరాబాద్‌కు ప్రత్యేకం అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ జీఎస్టీ తగ్గించడం ద్వారా ప్రజలకు మోదీ అలయ్ బలయ్ ఇచ్చారని పేర్కొన్నారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ, దేశంలో భిన్న సంస్కృతి సంప్రదాయాలు ఉన్నా, అన్ని పండుగల ఉద్దేశం.. అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలన్నదేనన్నారు. 'మానవ సేవే మాధవ సేవ అని భగవద్గీతలో శ్రీకృష్ణుడు ఉపదేశించినట్లుగా మానవీయ విలువలతో కూడిన సేవ అవసరం అని పేర్కొన్నారు. మన సంప్రదాయం, సంస్కృతి, ఆచార వ్యవహారాలను ముందు తరాలు తెలుసుకోవడానికి అలయ్ బలయ్ ఒక చక్కటి కార్యక్రమం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దసరా పండుగ మరుసటి రోజు అలయ్ బలయ్ కార్యక్రమాన్ని పార్టీలకు అతీతరంగా నిర్వహిస్తున్నారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయ పూర్వకగా ప్రేమను పంచుకోవడమేనన్నారు.హనుమంతుడిని శ్రీరాముడు అలింగనంచేసుకున్నారని, ఆ కాలం నుంచే ఈ అలయ్ బలయ్ ఉందని వివరించారు. రాజకీయాలకు అతీతంగా నేతలంగా ఒకే వేదికపై రావడం తమలో నమ్మకం, ఆత్మవిశ్వాసం పెంచిందని సినీనటుడు నాగార్జున అక్కినేని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు వస్తే అందరూ మద్దతుగా నిలుస్తారనే నమ్మకం ఏర్పడిందన్నారు. వచ్చే దసరాకు అలయ్ బలయ్ కార్యక్రమాన్ని రాయసీమ, ఉత్తర ప్రదేశ్‌లో నిర్వహించాలని, అక్కడి సంస్కృతిని మార్చాల్సిన అవసరముందని మాజీ ఎంపీ వీహెచ్ అన్నారు. దత్తాత్రేయ అందరిని ప్రేమిస్తారని, ఆయన అజాత శత్రువని, భిన్నప్రాయాలున్న వారిని ఒక వేదిక మీదకు తీసుకువస్తున్నారని మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. అలయ్ బలయ్‌ని గిన్నిస్ బుక్‌లో రికార్డు చేయాల్సిన అవసరముందన్నారు. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం సమానత్వానికి ప్రతీక అని అన్నారు. బండారు దత్తాత్రేయకు ఎవరు సాటి రారని సీపీఐ నేత నారాయణ పేర్కొన్నారు. ఇది అద్భుత కార్యక్రమం అని కాంగ్రెస్ సీనియర్ నేత కేశవరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మానవ సంబంధాలకు ప్రతీక అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల్లో, రాజకీయ పరంగా నేతలుగా ఒకరికొకరం తిట్టుకుంటామని, కానీ అలయ్ బలయ్ వేదిక మాత్రం అందరిని కలిసికట్టుగా ఉంచుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను బండారు దత్తాత్రేయ సత్కరించారు.